www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 9 మార్చి 2024
5
తిరుపతి

వంటింటి కుందేళ్లు కాదు 'ధీర' వనితలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఆధునిక మహిళలు వంటింటి కుందేళ్లు కాదని, ధీర వనితలని బిఆర్ అంబేద్కర్ కాసాగ్రౌండ్ గురుకులం ప్రిన్సిపాల్ ప్రభావతి అన్నారు. స్థానిక కాసాగ్రౌండ్ గురుకుల పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలపై 'ప్రజాశక్తి' ప్రచురించిన 'ధీర' ప్రత్యేక సంచికను ఆమె ఆవిష్కరించారు. మహిళా చైతన్యం రావాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. చదువుకున్న మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు. మహిళలు చట్టాలు-హక్కులపై అవగాహన పెంచుకుంటే తమ కాళ్లపై తాము నిలబడగలరని సూచించారు.

'ప్రజాశక్తి' తీసుకొచ్చిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ప్రభావతి

తిరుపతి జనసేనకే..

పవన్‌కల్యాణే అభ్యర్థి..?

టిడిపి ఆశావాహుల్లో అసంతృప్తి
బిజెపితో పొత్తు ఎలా ఉంటుందో..

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిడిపి, జనసేన పొత్తుల్లో భాగంగా తిరుపతి అసెంబ్లీ సీటును జనసేనకు కేటాయిస్తున్నట్లుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు వెల్లడించారు. జనసేన సీటులో జనసేన అభ్యర్థులే పోటీ చేస్తారని, టిడిపి ఆశావాహులు ఆశించరాదని ఇప్పటికే అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అయితే టిడిపితో సంప్రదింపుల నేపథ్యంలో వారూ తిరుపతి, శ్రీకాళహస్తి అసెంబ్లీని ఆశిస్తుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో బుజ్జగింపుల పర్వం అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు తలనొప్పి కానుంది.

తిరుపతి ఆశావాహులు ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్, పూళా విజయకుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, జెబి శ్రీనివాస్‌లు జనసేన అభ్యర్థి గెలుపుకు సహకరించాలని ఆదేశించారు. టిడిపి అధికారంలోకి వస్తే మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మకు ఎంఎల్‌సి, మిగిలిన వారికి రాష్ట్రస్థాయిలో పదవులు ఇస్తామని బుజ్జగించినట్లు తెలుస్తోంది. అయితే వారిలో ఆశ చావలేదు. ఎలాగైనా అభ్యర్థిగా పోటీచేసే మిత్రపక్షమైన జనసేనలోకి వెళ్లేందుకు సుగుణమ్మ, పూళా విజయకుమార్, జెబి శ్రీనివాస్ ప్రయత్నిస్తున్నారు. జనసేన నేతలతో సంప్రదింపులు చేస్తున్నారు. బిజెపితో పొత్తు కుదుర్చుకునేందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఢిల్లీ వెళ్లిన నేపథ్యంలో వీరు వేచి ఉన్నారు. చంద్రబాబు సూచన మేరకు రాష్ట్రంలో పవన్‌కల్యాణ్ సునాయాసంగా గెలిచే సీటు తిరుపతి అని, భీమవరం, పిఠాపురం నుంచి పోటీ చేయిస్తారని చెప్పడంతో ఇక్కడినుంచే 90శాతం పోటీ చేస్తారని చర్చ నడుస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి బిజెపితో సహా జనసేన, టిడిపి తుది జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఇక్కడ బలిజలు టిడిపి, జనసేనల్లో ఎవరు పోటీ చేసినా పవన్‌కల్యాణ్ మినహా మిగిలిన ఎవరికైనా స్థానిక బలిజలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చిత్తూరు సిట్టింగ్ ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు వైసిపికి రాజీనామా చేసి జనసేన కండువా కప్పుకున్నారు. అక్కడ టిడిపి అభ్యర్థి గురజాల శ్రీనివాస్‌ను ప్రకటించడంతో తిరుపతికి వలసొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. రాయలసీమలో బిజెపి తిరుపతి, రాజంపేట పార్లమెంట్, తిరుపతి, శ్రీకాళహస్తి అసెంబ్లీ స్థానాలు కావాలని బిజెపి కోరినట్లు తెలుస్తోంది. అయితే చంద్రబాబు అరకు, రాజంపేట, తిరుపతి, అనకాపల్లి పార్లమెంట్ నుంచి పోటీ చేయాలని, తిరుపతి అసెంబ్లీ ఇస్తామని బిజెపి అధినేతలకు సమాచారం. ఒకవేళ పవన్‌కల్యాణ్ పోటీ చేయకపోతే డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కిరణ్‌రాయల్ పేర్లు వినిపిస్తున్నాయి. మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ మాత్రం జనసేన కండువా కప్పుకుంటే ఆమె పేరూ వినిపిస్తోంది. ఏదిఏమైనా టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా తుది జాబితా అర్ధరాత్రి ప్రకటించే అవకాశం ఉంది. శ్రీకాళహస్తిలో బిజెపి నుంచి కోలా ఆనంద్‌కు ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది.

పెట్లూరు పేదలకు భూములు పంచాలి

భూపోరాటంలో వి.నాగరాజు, వి.చెంగయ్య

ఎర్రజెండా పాతి సిపిఎం భూపోరాటం

ప్రజాశక్తి - వెంకటగిరి రూరల్

దశాబ్దకాలంగా పెట్లూరు పేదలకు భూములు పంచాలని డిమాండ్ చేస్తున్నా, అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా కుంటిసాకులు చెబుతుండడంతో ఆగ్రహించిన పేదలు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రజెండాలు నాటి భూపోరాటం ప్రారంభించారు. రెవెన్యూ పరిధిలోని 250 ఎకరాల భూమి పేదలకు భూములు పంచాలి అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో 150 మంది అర్హులైన పేదలు ఉన్నారని, అందరికీ రెండు ఎకరాల చొప్పున భూములు పంచాలని డిమాండ్ చేశారు.

తిరుపతి జిల్లా వెంకటగిరి రూరల్ పరిధిలోని పెట్లూరు పంచాయతీ సర్వే నంబర్ 1లో 238 ఎకరాల 98 సెంట్లు, సర్వే నంబర్ 12లో 519 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఇందులో 250 ఎకరాల్లో ఎర్రజెండాలు నాటారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, డివిజన్ నాయకులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ గత పదేళ్లుగా ఆ భూముల్లోకి పేదలు వెళుతుంటే ఫారెస్టు వారు అడ్డుకుంటున్నారన్నారు. రికార్డుల ప్రకారం రెవెన్యూ మేత భూమిగా ఉన్నదాన్ని, ఫారెస్టు వారికి ఎటువంటి సంబంధం లేకపోయినా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఫారెస్టు వారిపైన చర్యలు తీసుకోవాలని, జాయింట్ సర్వే చేయాలని అనేక పర్యాయాలు వినతిపత్రాలు ఇచ్చినా చేస్తాం చూస్తాం అంటూ వనసంరక్షణ సమితులకు కేటాయించిన స్థలమని కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. వన సంరక్షణ సమితులకు కేటాయించి ఉంటే గత పదేళ్లలో ఒక్క చెట్టు కూడ నాటలేదని, పెట్లూరు గ్రామ పేదలు ఎవరూ లేకుండా వన సంరక్షణ సమితులు ఎలా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. పెట్లూరు గ్రామ పేదలకు భూములు పంచేంత వరకూ ఈ భూపోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఇదే సర్వే నంబర్లలో జగనన్న ఇళ్ల ప్లాట్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వైసిపి ఇన్‌ఛార్జి రాంకుమార్‌రెడ్డి, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూపోరాటంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ, రమణయ్య, గోపాలయ్య పాల్గొన్నారు.

మహిళకు 'వందనం'

తిరుపతిలో...

వేడుకగా మహిళా దినోత్సవం

సూళ్లూరుపేటలో.. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సభకు మహిళా కమిటీ జిల్లా కన్వీనర్ కెఎంఎస్ సునీల అధ్యక్షత వహించారు. యుటిఎఫ్, జనవిజ్ఞాన వేదిక, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సభకు తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండల నాయకులు హాజరయ్యారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం విశిష్ట అతిథిగా విచ్చేసి సందేశం ఇచ్చారు. మాజీ రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్, తిరుపతి జిల్లా ఐద్వా నాయకురాలు డాక్టర్ సాయిలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు దేవరాల నిర్మల, కె.శేఖర్, జెజె రాజశేఖర్, కె.ముత్యాలరెడ్డి, ఎస్‌ఎస్ నాయుడు, కందల శ్రీదేవి, ఎస్.చెంగయ్య, కె.లక్ష్మయ్య, వి.భాగ్యలక్ష్మి, లక్ష్మి, ఆర్.లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం సంబరంగా జరిగాయి. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. విశేష ప్రతిభ కనబరచిన మహిళలను గుర్తించి సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వక్తలు ఉద్ఘాటించారు.

తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీ, ఉప్పరపల్లెకు వెళ్లే రహదారి మలుపులో కార్పొరేషన్ నిధులతో వివిధ రంగాల్లో రాణిస్తున్న ఎనిమిది మహిళా విగ్రహాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణలు మహిళా వర్సిటీ వైస్‌ఛాన్సలర్ భారతి చేతుల మీదుగా ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఎనిమిది మహిళా మణుల విగ్రహాలను ఆవిష్కరించుకోవడం సంతోషకరమన్నారు. 80 లక్షల వ్యయంతో మహిలా విగ్రహాలను, ఫ్రీ లెఫ్ట్ పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ తిరుమాలిక మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఇ మహేష్ పాల్గొన్నారు.

లైన్స్‌క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి ఆర్గనైజేషన్ అధ్యక్షులు మక్కిన భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్ మాడ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో పారిశుధ్య కార్మికులను సత్కరించారు. డాక్టర్ అనుపమ, చెంచయ్య, ఓంప్రకాష్, చక్రపాణి, శంకర్, చౌదరి, జయలక్ష్మి పాల్గొన్నారు.

మహిళల అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమని మహిళా వర్సిటీ వీసి దేవూరు భారతి అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం, సెంటర్ ఫర్ విమెన్ సేఫ్టీ, అమెరికన్ తెలుగు అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సావేరి సెమినార్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆచార్య దేవూరు భారతి ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ గురించి మాట్లాడుతూ మహిళలపై పెట్టుబడి పెట్టడం అనేది ప్రపంచ భవిష్యత్తుపై పెట్టుబడి వంటిదని, మహిళల అభివద్ధితోనే దేశ సుస్థిరాభివద్ధి సాధ్యపడుతుందని అన్నారు. నేటి సాంకేతిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతూ కాదేది మహిళకు అసాధ్యం అని నిరూపించుకుంటూ ఉండడం హర్షనీయమని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించి వంద సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ మహిళలు లింగ వివక్షను ఎదుర్కొంటూ వుండడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి కీలకోపన్యాసకులుగా విచ్చేసిన అమర హాస్పిటల్, తిరుపతి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రమాదేవి మాట్లాడుతూ భారతదేశంలో కుటుంబ వ్యవస్థ స్థిరత్వంలో ఆర్థిక పురోగతిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, అవకాశాల వినియోగంలో స్త్రీ, పురుషులకు సమానత్వం ఉండాలని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని, అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఇండియా కోఆర్డినేటర్ సూర్య చంద్రారెడ్డి, సోషల్ వర్కర్ లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

రేణిగుంటలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద మహిళ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను సత్కరించారు. అనంతరం పేదలకు చీరలను పంపిణీ చేశారు. ఆషా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు, వైసిపి నాయకులు ప్రభాకర్, టిడిపి నాయకులు భాస్కర్, పూమణి, లక్ష్మి, తేజోవతి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో.. సుందరయ్యభవన్‌లో జెవివి, ఐద్వా ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్ఎం షరీఫ్ నాయకత్వంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్త్రీ పురుష సమానత్వం, మహిళా సాధికారత, సామాజిక చైతన్యం దిశగా ఐద్వా అహర్నిశలు పోరాడుతోందన్నారు. కుప్పమ్మ, రేవతి, పుష్ప పాల్గొన్నారు.

రామచంద్రాపురం (చంద్రగిరి)లో.. రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే పనిచేస్తున్న ప్రత్యేకతను సంతరించుకుని ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులను సత్కరించారు. దేశంలోనే రెండో మహిళా రైల్వేస్టేషన్ చంద్రగిరిలో ఉండటం గర్వకారణమని అన్నారు. తమ గురువర్యులు గల్లా అరుణకుమారి అడుగుజాడల్లో నడుస్తూ ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు.

మన సంస్కృతి సేవా ట్రస్టు వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ కె.హరినాథరెడ్డి పారిశుధ్య కార్మికులకు చీరలు పంచిపెట్టారు. చంద్రగిరి మేజర్ పంచాయతీ సర్పంచి రూపా రామ్మూర్తిని ఘనంగా సన్మానించారు.

సూళ్లూరుపేటలో...

మహిళా వర్సిటీలో..

ఉచిత హోమియో వైద్య శిబిరం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి నగర పరిధిలోని కపిల తీర్థం వద్ద శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని మంగళం హెూమియో వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శనానికి వచ్చిన వారికి రానున్న వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సీనియర్ ఆయుర్వేద వైద్యాధికారి విజయ్ కుమార్, మంగళం హెూమియో వైద్యాధికారిని ప్రసన్న లక్ష్మి వివరించారు. భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సిబ్బంది రమేష్, దీపిక పాల్గొన్నారు.

వైభవం...శివోత్సవం..!

ఎటు చూసినా శివ నామస్మరణే
వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'హర హర మహదేవా... శంభో శంకరా' అంటూ శివనామస్మరణలు... స్వర్ణాభరణాలతో దేదీప్యమానమై వెలుగుతున్న శివపార్వతులను చూసి తరించి పోయే భక్తజనం... స్వర్ణముఖినదిలో పుణ్యస్నానాలు...పితదేవతలకు తర్పణం సమర్పించే భక్తులు... శంఖం పూరించే జంగం దేవరలు... ఇలా ఎటు చూసినా భక్త జన సందోహమే. మహాశివరాత్రి సందర్భంగా సద్యోముక్తి క్షేత్రం శివనామ స్మరణతో మార్మోగింది.

శ్రీకాహస్తీశ్వర ఆయలంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం వాయులింగేశ్వరుడు నిత్యాభిషేక మూర్తియై భక్తులకు దర్శనమిచ్చారు. పండుగ వేళ స్వామి వారికి ఉదయం ప్రథమ, ద్వితీయ కాలాభిషేకాలతో పాటు ఉచ్చికాలాభిషేకం, సాయంత్రం ప్రదోష కాలాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా స్వామివారికి నవాభిషేకాలు చేశారు. మహాశివరాత్రి పురస్కరించుకుని వేకువ జామున 2గంటలకే మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య ఆలయ అర్చకులు పవిత్ర మంత్రోచ్ఛరణలు చేస్తూ స్వామివారిని మేల్కొలిపారు. ఆ తరువాత గోపూజ నిర్వహించారు. ఆ తరువాత సర్వదర్శనానికి అనుమతించారు. ఉదయం 5గంటల నుంచి 10.30గంటల మధ్య స్వామి, అమ్మవార్లకు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. రుద్రాభిషేకంతో పాటు క్షీరాభిషేకం, పచ్చకర్పూర అభిషేకం, పంచామత అభిషేకం ఒకదాని వెంట ఒకటి స్వామివారికి వరుసగా చేశారు. ఈ అభిషేకాలతో స్వామివారు తన భక్తులకు నిత్యాభిషేక మూర్తిగా తన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి కూడా వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామునుంచే భక్తులు స్వామీ అమ్మవార్లను దర్శించుకున్నారు.

పోలీసుల ఓవరాక్షన్

మహాశివరాత్రి బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు చేపట్టిన ఏర్పాట్లు అన్నీ విఫలమయ్యాయి. సామాన్య భక్తులతో పాటు ప్రముఖులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఆలయమంతా ఎక్కడపడితే అక్కడ క్యూ లైన్లు ఏర్పాటు చేయడం, అవగాహన లేకపోవడం, నాయకులు, పోలీసుల జోక్యం ఎక్కువ కావడంతో దర్శనాలు గందరగోళంగా మారాయి. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తామని చెప్పిన అధికారులు, ధర్మకర్తల మండలి మాటలు గాలికి కొట్టుకు పోయాయి. పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రత్యేకంగా క్యూలు నిర్మిస్తున్నామని చెప్పిన మాటలు వధా అయిపోయాయి. అయినవారికే అంతరాలయాల దర్శన భాగ్యం కలిగింది. పోలీసుల ఓవరక్షన్‌తో సామాన్య భక్తులు ఇబ్బంది పడ్డారు. అమ్మవారి సన్నిధికి వెళ్లడానికి మెట్లు దిగే క్రమంలో కొందరు తూలి పడిపోవడం, తోపులాట జరగడం అరుపులు కేకలు వేసుకోవడం జరిగాయి. తీరా అమ్మవారిని దర్శించుకోకుండానే పోలీసులు వారిని నెట్టి వేయడంతో భక్తులు మనస్థాపానికి గురయ్యారు. మహా లఘు దర్శనం అందరికీ అమలు చేసి ఉంటే ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేది. నాయకులతో పాటు పోలీసులు, కొందరు ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గుంపులు గుంపులుగా దర్శన ప్రత్యేక దర్శనాలకు తీసుకురావడం అంతరాలయం వరకు వెళ్లడం జరిగింది. ప్రతి శివరాత్రికి మధ్యాహ్నం వరకు సుమారు 70 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేవారు. అయితే ఈసారి ఆ సంఖ్య 50వేలకు కూడా చేరువ కాలేదని సమాచారం. అయినా భక్తులు అవస్తలు పడాల్సి వచ్చింది. భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఈవో నాగేశ్వరరావు దృష్టికి మీడియా తీసుకెళ్ళినా మౌనం వహించడం గమనార్హం.

శివరాత్రి రోజే ధర్మకర్తల మండలి ప్రకటన

శ్రీకాళహస్తీశ్వరాలయానికి మళ్లీ ధర్మకర్తల మండలిని నియమిస్తూ రాష్ట్ర దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలిలో 16మంది సభ్యులకు స్థానం కల్పించారు. ఇందులో గత మండలిలో ఉన్న వారే 12మంది ఉండటం విశేషం. నలుగురికి మాత్రమే కొత్తవారికి స్థానం కల్పించారు. మండలి సభ్యులతో పాటు తొమ్మిది మంది ప్రత్యేక ఆహ్వానితులను నియమించారు. ఈ ధర్మకర్తల మండలి పదవీకాలం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఏడాది పాటు ఉండనుంది. గత ధర్మకర్తల మండలి పదవీకాలం గత నెల 29వ తేదీ నాటికి ముగియడంతో మళ్లీ మండలి ఏర్పాటు చేశారు. ఈ ధర్మకర్తల మండలిలో అంజూరు తారక శ్రీనివాసులు, జల్లి క్రిష్ణయ్య, ఎన్.జయశ్యామ్, కొండూరు కష్ణకుమార్, సి.ప్రకాశం పంతులు, పసల సుమతి, దాసరి జయమ్మ, ఎస్.లక్ష్మి, ఎం.రమాప్రభ, వి.చెంచులత, కొండూరు సునీత, జె.భారతి, పెద్దిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి, పి.సుబ్బరామగుప్త, ఆలంపాటి శ్రీనివాసులు, ఎక్స్ అఫిసియో సభ్యులుగా ఎస్ఎంకె శ్రీకాళహస్తీశ్వర గురుకుల్ ను నియమించారు. సభ్యులందరూ కలసి మండలి ఛైర్మన్ గా అంజూరు తారక శ్రీనివాసులును ఎన్నుకోనున్నారు. కాగా గత ధర్మకర్తల మండలిలో సభ్యులుగా ఉన్న సాధన మునస్వామి, ఎన్.మునిలక్ష్మి, కేసరి చిన్న సుబ్బారెడ్డి, ఎం.మహిధర్ రెడ్డిని తప్పించారు. వీరి స్థానంలో కొత్తగా కొండుగారి కష్ణకుమార్, జె.భారతి, పి.సుబ్బరామగుప్త, ఆలంపాటి శ్రీనివాసులుకు స్థానం కల్పించారు. ఇక ధర్మకర్తల మండలితో పాటు చింతామణి పవన్ కుమార్ (పాండు), ఎన్.సుబ్రహ్మణ్యం, కె.శోభ, పి.నీల, పుట్టు లీలావతి, కె.మీనాక్షి, ఎస్.పవన్ కుమార్,. కంతా ఉదయ కుమార్ అనే తొమ్మిది మందిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు.

శ్రీకాళహస్తిలో భక్తజనం



మరోసారి ప్రమాణస్వీకారం చేస్తున్న అంజూరు

మఠం భూముల ఆక్రమణలో...

అసలు సూత్రధారి

కబ్జాలపర్వంలో పేదలే సమిధలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

దేశవ్యాప్తంగా ఏ మఠానికీ లేనన్ని భూములు శ్రీ స్వామి హథీరాంజీ మఠానికి మాత్రమే ఉన్నాయి. దశాబ్దాలుగా మఠానికి చెందిన భూములపై రాజకీయ నాయకుల పెత్తనం పెరుగుతుండడంతో మఠానికి చెందిన భూములు క్రమేపి అన్యాక్రాంతమవుతూ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. అర్జున్ దాస్ మహంతుగా బాధ్యతలు తీసుకోక ముందు హథీరాంజీ మఠం రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉండేది. హాథీరాంజీ మఠం భూములు రాజకీయ నాయకులు అన్యాక్రాంతం చేస్తున్నారని అర్జున్ దాస్ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అన్యాక్రాంతం వాస్తవమేనని తేల్చిన కోర్టు అర్జున్ దాస్ ను మఠానికి మహంతుగా నియమిస్తూ మఠం పాలన వ్యవహారాలతో పాటు, మఠం ద్వారా జరిగే ధార్మిక కార్యక్రమాలను నిర్వహించేలా అధికారాలు ఇవ్వాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కు ఉత్తర్వులు జారీ చేసింది.

మఠం భూముల్లో రాజకీయ జోక్యం

అర్జున్ దాస్ మహంతుగా పదవీ బాధ్యతలు చేపట్టాక అన్యాక్రాంతమైన ఒకటి, రెండు మఠం భూములను స్వాధీనం చేసుకోవడంతో రాజకీయ జోక్యాలు మొదలయ్యాయి. ఆనాటి నుండి మఠం మహంతుగా అర్జున్ దాస్ రాజకీయ జోక్యాలకు తలొగ్గి అక్రమార్జనకు పెట్టుబడిగా మార్చేసుకున్నారు. ఈ క్రమంలో మఠం భూములు వ్యవసాయ వినియోగానికి లీజు ప్రతిపాదికన కేటాయింపులు చేయించుకొని, దానిపై కోర్టుల్లో పిల్ వేసి ఎలాగైనా లీజు ద్వారా పొందిన మఠం భూమిని సొంతం చేసుకోవాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. మఠం భూములను లీజుకు పొందిన వారు సకాలంలో లీజు నగదును చెల్లించక మఠం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తూ వచ్చారు.

భూముల ఆక్రమణ వెనుక ఉన్నదెవరు..?

తుమ్మలగుంట మఠం భూముల్లో అధికార పార్టీ నాయకుల అండదండలతో చోటా మోటా నాయకులు ల్యాండ్ మాఫియాగా ఏర్పడి లక్షల రూపాయల వరకు ఒక్కో ఫ్లాటు అమ్మారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే క్రమంలో మఠం ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు బుధవారం తెల్లవారుజామున తొలగించిన ఇళ్ల వద్ద వారిని మీకు ఈ స్థలం ఎవరు అమ్మారు?... మీరు కొన్న డాక్యుమెంటు మాకు అందిస్తే మేము వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన ఎవరూ స్పందించలేదని మీడియాతో చెప్పారు.

అధికారపార్టీ నాయకుల జోలికి వెళ్లరే.....

తుమ్మలగుంటలో అధికార పార్టీ నాయకులు ఐదు సెంట్లు నుంచి ఆరు సెంట్లుపైగా స్థలాన్ని ఆక్రమించి షెడ్లు నిర్మిస్తున్నారని, మఠం అధికారులు వాటి జోలికి ఎందుకు వెళ్లరని ప్రతిపక్ష టిడిపి ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. ఇదే క్రమంలో పుదిపట్ల సర్పంచి బడి సుధా యాదవ్ కూడా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పేరిట హాథీరాంజీ మఠం భూమి రిజిస్ట్రేషన్ అయ్యి ఉందని, సదరు మఠం స్థలంలో అధికారులు మఠంకు చెందిన భూమిగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

దిక్కుతోచని స్థితిలో పేదలు.....

బుధవారం తుమ్మలగుంటలో జరిగిన కూల్చివేతల్లో అంతో ఇంతో సొమ్ము పెట్టుకుని కొనుక్కున్న స్థలాలలో నిర్మించుకున్న ఇళ్లను అధికారులు జెసిబి యంత్రాల సహాయంతో కూల్చివేయడంతో పేదలు లబోదిబోమంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. మరోవైపు అధికార వైసీపీలోనే కొందరు తమది కూడా కొట్టేసారంటూ మోహిత్ రెడ్డి ఎదుట ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలు ఆడినట్టుగా సమాచారం. మోహిత్ రెడ్డి నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. మీకు తెలియకుండా అధికారులు వస్తారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. టిడిపి పార్టీకి చెందిన వారు కూడా ఇళ్ల కూల్చివేతను అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిపై మఠం స్థలాన్ని కొనుక్కోవద్దని మఠం ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు పదే పదే చెబుతున్నా పట్టించుకోకపోవడం తోనే ఇంత నష్టం వాటిల్లుతోందని మఠం సిబ్బంది చెబుతున్నారు. అంతిమంగా నష్టపోయింది మాత్రం పేదలే.

పేదలకు జగనన్న ఇంటి పట్టాలు రాలేదా.....

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవరత్నాల పథకంలో భాగంగా పేదలందరికీ ఇంటి స్థలాలు పథకం అమలు చేస్తోంది. ఎమ్మెల్యే స్వగ్రామమైన తుమ్మలగుంటలో పేదలంటూ ఇల్లు నిర్మించుకున్నామని చెబుతున్న వారికి ఇక్కడి అధికార పార్టీ నాయకులు జగనన్న ఇంటి పట్టాలు వచ్చేలా చర్యలు తీసుకోలేదా?.... జాతీయ రహదారికి సమీపంలో ఉన్న మఠం భూములను అడ్డాగా చేసుకొని తక్కువ ధరకు పేదలంటూ చెబుతున్న వారికి అమ్మేసారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ మఠం భూముల్లో ప్రస్తుతం ఇల్లు కూల్చిన ప్రదేశంలో మళ్ళీ కట్టడాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. పేదల ముసుగులో అధికార పార్టీకి చెందినవారు ప్రభుత్వ సెలవు దినాల్లో ఎడాపెడా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

దేగ రవి రాఘవేంద్రను కలిసిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని దర్గా వీధి లోని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగ రవి రాఘవేంద్రను ఆయన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కలిసి టిడిపి గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ తోనే బడుగు , బలహీన వర్గాల అభివృద్ధి అని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కి యునైటెడ్ ఫోరం మద్దతు తెలిపి, పార్టీ విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం పార్టీ లోకి రావాలని ఫోరం సభ్యులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ విభాగం సభ్యులు మాకాని వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా ఎస్సీ అధ్యక్షులు గిరి చెంచయ్య,రాష్ట్ర యువత ఎస్సీ అధ్యక్షులు మణి,జిల్లా యువత అధ్యక్షులు అశోక్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రోటరీ క్లబ్ వెస్ట్ వారోత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మయూరి శ్యామ్ యాదవ్ , సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి సహకారంతో, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆడిటర్ కంటి రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ వేస్ట్ వారోత్సవాల్లో నూతనంగా ప్రారంభించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో ,సనత్ కుమార్ రెడ్డి ,ధనుంజయ రెడ్డి ,బలరాం రెడ్డి ,డాక్టర్ రాజా ,చంద్రహాస్ పాల్గొన్నారు.

తిరుపతిలో యమహా బ్లూ స్క్వేర్ ఔట్‌లెట్ ప్రారంభం

యమహా బ్లూ స్క్వేర్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఇండియా యమహా మోటర్ (ఐవైఎం) ప్రైవేట్ లిమిటెడ్ నూతన బ్లూ స్క్వేర్ ఔట్‌లెట్‌ను తిరుపతిలో శుక్రవారం ప్రారంభిం చింది. ఆర్కె ఎంటర్‌ప్రైజెస్' బ్యానర్‌పై తిరుపతి రేణిగుంట రోడ్డులో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ యమహా బ్లూ స్క్వేర్ షోరూమ్‌లు అత్యంత వ్యక్తిగతీకరించిన విధానం ద్వారా సమగ్రమైన సేల్స్, సర్వీస్, సపోర్ట్‌లో కస్టమర్‌లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించడానికి రూపొందిం చారన్నారు. ఈ ప్రీమియం అవుట్‌లెట్‌లలోని ప్రతి విభాగం అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్స్‌లో లోతుగా పాతుకుపోయిన గ్లోబల్ బ్రాండ్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు గర్వించదగ్గ భావాన్ని వినియోగదారులకు కలిగించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించ బడింది. ఈ సిద్ధాంతానికి అనుగుణంగా మార్గనిర్దేశం చేయబడిన, యమహా బ్రాండ్ గర్వించదగిన రేసింగ్ వారసత్వాన్ని సూచించే "బ్లూ" యమహా ద్విచక్ర వాహనాలలోని ఉల్లాసకరమైన, స్పోర్టీ, స్టైలిష్ శ్రేణితో కనెక్ట్ అవ్వడానికి క్యూరేటెడ్ ప్లాట్‌ఫారమ్‌కు ప్రతీకగా "స్క్వేర్" కలయిక ద్వారా కస్టమర్‌లతో తక్షణ సంబంధాన్ని ఏర్పరుచు కుందని తెలిపారు. దీన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సదాశివేశ్వరుని దర్శించుకున్న మంత్రి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మహాశివరాత్రి పురస్కరించుకొని పుత్తూరు రూరల్ మండలం వేణుగోపాలపురం, తడుకు పంచాయతీలోని నాగినేని సదాశివేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. నాగిలేరు వద్ద మంత్రి అన్నదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఆలయ పూజారులు విశేష పూజలు చేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంకర తోలారు.. రోడ్డు మరమ్మతు పూర్తి చేయరా?

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండల పరిధిలోని ఆనం బట్టు రోడ్డు, తొర్రూరు, గోపాలకృష్ణాపురం వెళ్లే దారి ఆర్అండ్‌బిరోడ్ కొండల్ చెరువు వద్ద గుంతల రోడ్డు మరమ్మతులకు కాంట్రాక్టరు 20 రోజుల క్రితం కంకర తోలాడు. దాన్ని పట్టించుకోకుండా వదిలేశారు. స్కూల్ పిల్లలు, కుటుంబ సభ్యులు స్కూటర్లలో రాత్రిపూట వెళ్లే సమయంలో తెలియకుండా పడి లేచి ప్రమాదాలకు గురై వెళుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతులపై శ్రద్ధ చూపా లని కోరుతున్నారు. తక్షణం కంకర మట్టి పోసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: జగనన్న ప్రవేశపెట్టిన ఆసరా పథకం నాలుగో విడత చెక్కులను సత్య వేదు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నూకతాటి రాజేష్, ఎంపీ గురుమూర్తి చేతుల మీదుగా ఏపిఎం ఇందిరా అధ్యక్షతన మహిళలకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 729 మహిళల గ్రూపులకు6.61 కోట్ల రూపాయలు మహిళ ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు గోపాల్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు ఆరని విద్యానాథరెడ్డి, వెలుగు సిబ్బంది మండలంలోని వెలుగు గ్రూపు సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జానపద కళల వల్ల ఐక్యత : సిఐటియు

ప్రజాశక్తి- ఏర్పేడు: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాపానాయుడు పేటలో శివాలయం వద్ద పాండురంగ కోలాట భజన బృందం ఆర్ వి కండ్రిగ గ్రామం జానకి రామయ్య గురువు ధర్మయ్య, గణేష్ వాయిద్యం బృందం ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి షేక్ కరిముల్ల మాట్లాడుతూ జానపద కళల వల్ల ఐక్యత ఏర్పడుతుందని, మానసిక ఉల్లాసం కలిగిస్తుందన్నారు. జానపద వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రంగయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

విమర్శలు అవాస్తవం: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి మేరీగ మురళీధర్ ఎన్ని రాజకీయ పార్టీలు మారి ప్రస్తుతం వైసీపీలో ఉన్నారో గుర్తు తెచ్చుకుని ఇతరులపై విమర్శలు చేయాలని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు లోని టిడిపి కార్యాలయంలో సునీల్ కుమార్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గూడూరు వైసీపీ ఇన్‌ఛార్జి మేరీగ మురళీధర్ చేసిన వ్యాఖ్య లను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: మహాశివరాత్రి పురస్కరించుకొని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి ప్రతి ఏటా సాంప్రదాయంగా తలకోన సిద్దేశ్వర స్వామికి సారెతో పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పాలకమండలి ఛైర్మన్, సభ్యులు, సిబ్బంది స్వాగతం పలికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా దర్శనం చేసి పంపాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి అధికారులను ఆదేశించారు.

సమస్యలు పరిష్కరించకుంటే అడ్డుకుంటాం..!

గోపాలపురం ఎస్టీల ఆందోళన

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): మండలంలోని తొండవాడ పంచాయతీ 'గోపాలపురం ఎస్సీ కాలనీకి చెందిన ప్రధాన సమస్యలు పరిష్కరించకుంటే ప్రజా ప్రతినిధులను. నాయకులను అడ్డుకుంటాం.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, త్వరలో జరగనున్న ఎన్నికలను బహిష్కరిస్తాం..!' అని కాలనీవాసులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఉదయం గోపాలపురం ఎస్సీ కాలనీలో తమ కాలనీ కి సంబంధించిన శ్మశాన వాటిక, డ్రైనేజీ కాలువల నిర్మాణం, కాలనీలో నిరుద్యోగులుగా ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కాలనీకి చెందిన ఎస్టీలు డిమాండ్ చేశారు. గోపాలపురం ఎస్సీ కాలనీలో ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని ఎస్టీలు కోరారు. తొండవాడ గ్రామపంచాయతీలో ఎస్టీలు అధికంగా ఉన్నప్పటికీ ఎస్టీలకు సర్పంచ్ పోటీ స్థానాన్ని ఎస్టీలకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో పరమాల గోపి, గ్రామానికి చెందిన ఎస్టీలు పాల్గొన్నారు.

స్పార్క్-2024 విజేతగా అక్షిత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ తతీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు స్పార్క్-24 పేరిట స్పీచ్ కాంపిటీషన్ ను నిర్వహించగా స్పార్క్-2024 విజేతగా బీకాం విద్యార్థిని అక్షిత నిలిచారు. 150 మంది విద్యార్థిని విద్యార్థులు వీడియో ప్రజెంటేషన్, ఎక్స్టెంపోర్, గ్రూప్ డిస్కషన్ తదితర విభాగాలలో విద్యార్థులు తమ ప్రతిభను చూపి 17 మంది ఫైనల్స్ కు అర్హత సాధించారని కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ లు తెలిపారు. అంతిమ పోటీలలో ప్రతి విద్యార్థి నేటి ప్రపంచ పరిస్థితులు, ప్రకతి పరిరక్షణ, నీటి ప్రాముఖ్యత, మంచి అలవాట్లు, చైల్డ్ లేబర్ వంటి అంశాలను తెలియజేశారు. మొదటి స్థానంలో నిలిచిన అక్షిత కు 5 వేల రూపాయల నగదుతో పాటు, ఉత్తమ ప్రశంసా పత్రం, షీల్డ్, ద్వితీయ స్థానంలో రుక్సాణకు రూ.3000, తతీయ స్థానంలో శ్రావణి వెయ్యి రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, షీల్డ్ ను కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ లచే అందజేశారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-బుచ్చి నాయుడు కండ్రిగ: మహాశివరాత్రి పర్వదినాన్ని మండలం లోని 28 గ్రామ పంచాయతీ ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని సిద్దేశ్వర కోనలో శుక్రవారం రాత్రి శివరాత్రిని ఘనంగా నిర్వహించారు. తమిళనాడు , ఆంధ్ర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మండలంలోని పెద్దపాలవేడులో సోమలింగేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు గ్రామస్థులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కల్పించారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు సుధాకర్ రెడ్డి, గ్రామస్థులు, కాలనీ పెద్దల పర్యవేక్షణలో ప్రశాంతంగా

ఆదాయం అధికం..సౌకర్యాలు శూన్యం..

- మహిళలకు మౌలిక వసతులు కరువు - అధికారుల నిర్లక్ష్యం
- భక్తులకు తప్పని కష్టాలు - అభివృద్ధికి ఆమడ దూరంలో వాలేశ్వర స్వామి ఆలయం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఆదాయం అధికంగా వున్నా ఆలయంలో అభివృద్ధికి ఆమడ దూరంలో వుంది. శివరాత్రి ఉత్సవాలకు భక్తులకు కల్పించాల్సిన మౌలిక సౌకర్యాలు సైతం కల్పించలేదు. ఈ కారణంగా ఉత్సవాలకు తిలకించేందుకు వచ్చిన మహిళలు మరుగుదొడ్ల సౌకర్యం లేక నానా కష్టాలు పడ్డారు. రాత్రి వేళ జాగారం చేసేందుకు స్థలం లేక పడరాని పాట్లు పడ్డారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వాలేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి నోచుకోవడంలేదని సౌకర్యాల కల్పనలో ఆలయ పాలక మండలి సభ్యులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తాయి..

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం రామగిరిలోని పురాతన శ్రీ మరగదాంబిక సమేత వాలీశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఆలయంలో కాలభైరవునికి నెలకు రెండు పర్యాలుగా అష్టమి రోజున దీపం వెలిగించి పూజలు నిర్వహిస్తారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. రామగిరిలో కొండపైన సుబ్రహ్మణ్య స్వామి కొండ కింది భాగంలో వాలేశ్వర స్వామిఆలయం వుండడంతో ప్రతి ఏటా మహాశివరాత్రి, ఆడి కృత్తిక సమయాలలో 10 నుంచి 15 వేల మంది భక్తులు దర్శించుకుంటారు. మహా శివరాత్రి రోజు 5వేల మంది భక్తులు అక్కడే రాత్రి జాగారం చేస్తారు. భక్తుల కోసం ఎంత గొప్పగా దాతలు పందరి భజలు, హరికథలు, ఉచిత అన్నదానం సౌకర్యాలు

భక్తులకు కల్పిస్తున్నారు. హుండీ ఆదాయం కూడా అధిక మొత్తంలో వస్తోంది. రామగిరిలో వెలిసిన ఆలయాలకు గుడి మాన్యం భూములు వున్నాయి. అందులో ఆదాయం బాగా వస్తోంది. అనేక రకాలుగా భక్తులు, దాతలు ఆలయాల కోసం ఆర్థికంగా అందిస్తున్నా భక్తులకు మాత్రం మౌలిక వసతులు కల్పించడంలో ఆలయ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధికారులు ఈ ఆలయంలో ఉండడం వల్ల భక్తులకు అన్ని వసతులు కల్పించకపోవడమే కాక ఆలయం అభివృద్ధి కూడా ముందుకు సాగడంలేదని గ్రామ ప్రజలతో పాటు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరుగుదొడ్లు లేకపోవడం దారుణం

ఐదు సంవత్సరాలుగా రామగిరిలోని కాలభైరవుని అష్టమ రోజున దీపం వెలిగించి పూజలు చేస్తారు. ఆ రోజు వచ్చే భక్తులకు కూడా కాలకృత్యాలకు వెళ్లాలంటే మరుగుదొడ్ల లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి

- మునెమ్మ, నారాయణవనం.

మౌలిక వసతులు కల్పించాలి

నేను నా కుటుంబంతో పాటు గత పది సంవత్సరాలుగా ఈ ఆలయానికి వస్తున్నాను.. మా కుటుంబంలో ఉన్న భార్య, అమ్మ , కూతురితో కలిసి వచ్చినప్పుడు మౌలిక వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నాము. నది వద్ద స్నానం చేసిన తర్వాత దుస్తులు మార్చుకోవాలన్నా, కాలకృత్యాలకు వెళ్లాలన్నా వసతులు పూర్తిగా లేవు. అలాంటి సమయంలో భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. ఈవో లత, పాలక మండలి మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణ.. భక్తుల మనోభావాన్ని దెబ్బతీస్తున్నారు.. ఇంటికైనా మౌలిక వసతులు కల్పించాలి.

- వెంకటేష్, నగరి.

మానసిక వేదనకు గురవుతున్నారు..

నేను కెవిపురం మండలం నుంచి గత మూడు సంవత్సరాలుగా ఈ ఆలయానికి వస్తున్నాను. అష్టమి రోజు ప్రత్యేకంగా మహిళలు ఎక్కువగా వచ్చి కాలభైరవుని దీపారాధన చేస్తుంటారు. వచ్చిన ప్రతిసారి కనీసం మౌలిక వసతులు కూడా లేక మహిళలు మానసిక వేదనకు గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మహిళ భక్తుల కోసం మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.

- రాసి, కెవిబి పురం మండలం.

దళితులకు సాగు భూమి పట్టాలు ఇవ్వాలి: సిపిఎం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: దళితులకు సాగు భూమి పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు. బుచ్చినాయుడు కండ్రిక మండలం కుక్కంబాకం రెవెన్యూ లోని సర్వే నంబర్ 81 లో ఉన్న 82 ఎకరాల ప్రభుత్వ భూమిని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రజెండాలు నాటి పేదలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ కుక్కంబాకం దళితులు తమ రెవెన్యూ గ్రామంలోని భూములు దళితులకు ఇంతకాలం పంచకుండా వారి ఓట్లతో అధికారంలోకొచ్చిన రాజకీయ పార్టీలు దళితులను మోసం చేసి, తిరుపతి అగ్రకులాల నాయకులకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలు దళితుల ఓట్ల కోసం మాయమాటలు చెబుతారు తప్ప అగ్రకులాల వాళ్లకి , స్థానికేతరులకు వాటిని కట్టబెట్టతారన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 81 లో ఉన్న 82 ఎకరాల ప్రభుత్వ భూమి

సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్న దళితులు

దళితులకు సాగు భూమి పట్టాలు ఇవ్వాలన్నారు. భూ కబ్జా దారులపై ల్యాండ్ గ్రాబ్లింగ్ కేసు, అట్రాసిటీ కేసు నమోదు చేయాల న్నారు. స్థానికేతరులకు కుక్కం బాకం లోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడానికి ఏ అర్హత వుందో చెప్పాలని ప్రశ్నించారు. స్థానికేతులకు అగ్రకులాల వారికి రెవెన్యూ, పోలీసు అధికారులు గతంలో కొమ్ము కాసిన సంగతిని గుర్తు చేశారు. అధికారులు స్థానిక దళితులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజకవర్గ నాయకులు రమేష్, నాగరాజు, మురళి, మండల కార్యదర్శి నలుగురి రమణయ్య, గ్రామ కార్యదర్శి జెకె రమణయ్య, సుజాత, సుబ్బమ్మ రమణయ్య, బుజ్జమ్మ పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్‌యుసిసి మెంబర్ రొటేరియన్ పిహెచ్ఎఫ్ డాక్టర్ బి.శ్యామ సుందర్‌రావు(మయూరి శ్యామ్ యాదవ్) ఆధ్వర్యంలో గూడూరు రెండవ పట్టణం లోని మినీ గురుకులంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. మినీ గురుకులం హెచ్ఎం మేరీ ప్రియత మాట్లాడుతూ మహిళలపై గౌరవంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మయూరి శ్యామ్ యాదవ్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రతి నెలలో మినీ గురుకులంలో సామూహిక జన్మదిన వేడుకలను మయూరి శ్యాం యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నిర్వహిస్తున్నామన్నారు. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మహిళ స్ఫూర్తి ప్రపంచాని కే ఆదర్శమన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళా సంఘం నాయకురాళ్లను సన్మానిస్తున్న నాయకులు

శ్రామిక మహిళా నేతలకు ఘన సన్మానం

గూడూరు పట్టణంలోని సిఐటియు కార్యా లయంలో శుక్రవా రం అంతర్జాతీయ మహిళా దినో త్సవం సంద ర్భంగా శ్రామిక మహిళ సంఘం కమిటీ నాయకు రాళ్లకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు (అనుబంధం) జిల్లా కార్యదర్శి బి గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకుల చేతుల మీదుగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ సృష్టిలో ఎలాంటి స్వార్థం, కల్మషం ఆశించకుండా సేవ చేయగలిగేది ఒక్క అమ్మ మాత్రమే అని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిందని దీన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించి ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి ప్రభావతి, కార్యదర్శి ఎం సంపూర్ణమ్మ, కమిటీ సభ్యులు ఆర్ సుబ్బమ్మ, బి పెంచలమ్మ, బి పోలమ్మ, కె పద్మమ్మ, డి మణెమ్మ, పి పెంచలమ్మ, మున్సిపల్ సంఘం గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, మున్సిపల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, బి.రమేష్,ధారా కోటేశ్వరరావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి యస్ సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామంజి మణి, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో రైల్వే స్టేషన్ అధికారుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మను ఆదర్శ మహిళగా గుర్తించి సమావేశంలో ఘనంగా సన్మానించారు. మెమొంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు, యూనియన్ నాయకులు నాగరాజు, గోపి, డాక్టర్ శశి కుమార్, ఆర్‌పిఎఫ్ సీఐ నందులాల్, వైసిపి నాయకులు గోపాల్ యాదవ్, సురేష్ రెడ్డి, ముని, సాయి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : మహిళా దినోత్సవ సందర్భంగా పుత్తూరు గవర్నమెంట్ హాస్పిటల్‌లో పనిచేసే మహిళా డాక్టర్లు ,నర్సులు, శానిటేషన్ సిబ్బంది 32 మందికి పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె ఎల్ మూర్తి, ప్రధాన కార్యదర్శి ముని కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి రాజు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ద్వారా కేక్ కట్ చేసి దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ బ్రోకర్స్ అసోసియేషన్ సభ్యుడు రావిళ్ళ మాధవ నాయుడు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించి రాబోయే రోజుల్లో మగవారితో సమానంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ నడక సంఘ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవి రాజు, పుత్తూరు వాకర్స్ , జయ రామానాయుడు , యుగంధర్ రాజు, మురగారెడ్డి , కుప్పయ్య శెట్టి, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేణిగుంట: పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవార మండల విద్యా అధికారిని ఇందిరాదేవి , ప్రధానోపాధ్యాయు రాలు, విష్ణువర్ధిని సమక్షంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మీన, మురళి , రామచంద్రయ్య, నిర్మలమ్మ, ఉపాధ్యాయు లు, విద్యార్థు లు, ఓవిరమణ, ఐద్వా నాయకులు ఈశ్వరి అంగన్‌వాడీ టీచర్, రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్టు నాయకురాలు ధనమ్మ,కు, ఇందిరా దేవి, విష్ణువర్ధనం, నాయకురాలు ఉషారాణికి శాలువతో ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

తిరుపతి సిటీ: నేటి సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్, ఐటీ కే. శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ శివ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు చేయూతను అందిస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత ద్వారానే దేశాభివృద్ధి అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తుందని వివరించారు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్ డి) జే. రమణా దేవి మాట్లాడుతూ మహిళలు వివిధ రంగాలలో తమ విధుల నిర్వహణలో దూసుకుపోతూ ఆయా సంస్థల అభివృద్ధికి తమ సహకారాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ మాజీ జనరల్ మేనేజర్ శారద, పే ఆఫీసర్ గాయత్రి భాయి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హేమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసవిలత, మాజీ అకౌంట్స్ ఆఫీసర్ జయలక్ష్మి పాల్గొన్నారు.

క్రైం న్యూస్

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణం లోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న షేక్ నురుల్లా కూల్ డ్రింక్ షాప్‌లో 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, దుకాణ యజమానిని అరెస్ట్ చేశామని గూడూరు ఎస్ఈబి సిఐ రమేష్ పేర్కొన్నారు. గూడూరు రెండో పట్టణంలోని ఎస్ఈబి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి ఎస్ఐ మోసెస్, సిబ్బంది కిరణ్ సింగ్, రమేష్, ఆనంద్ బాబూ, రాం ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- రేణిగుంట : రేణిగుంట పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రేణిగుంట పాంచాలి నగర్‌కు చెందిన పోలమ్మ (74) సరుకులు తీసుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్థానికులు 108 కి ఫోన్ చేసి తిరుపతి హాస్పిటల్ కి తరలించారు. రేణిగుంట అర్బన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : కుటుంబ కలహాలతో ఆత్మ హత్యా యత్నానికి పాల్పడిన యువకుడుని వెంకటగిరి పోలీసులు శుక్రవారం రక్షిం చారు. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం దుర్గ సముద్ర గ్రామానికి చెందిన తోటి నిరంజన్ కుమార్ అనే యువకుడు కుటుంబ సమస్యలతో కలత చెంది వెంకటగిరి మండలం పాళ్లెం కోట అటవీ ప్రాంతంలోని ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్నట్లు సోషల్ మీడియాలో రావడంతో వెంకటగిరి ఎస్ఐ సుధాకర్ రెడ్డి తన సిబ్బందితో అతని ఫోన్ నెంబర్ ట్రేస్ ఔట్ చేసి చాకచక్యంగా ఆ యువకుడి ప్రాణాలను కాపాడారు. సా యంత్రం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించినిరంజన్‌ని నిర్బంధించినట్లు ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE:: TIRUPATI
G.O.P.NO.55 OF 2024

1.M.Malleswari
2. M.Nagendra Reddy
3. M.Yogimuniswar Reddy
Petitioners 2 & 3 are minors respesented by their Mother/Natural Gaurdian 1st Petitioner ...Petitioners

Vs.

Nil ...Respondent

GENERAL NOTICE

ఇందుమూలముగా యావత్ మందికి తెలియజేయడమేమనగా పైకనిన ఎం. మల్లీశ్వరి కి తన మైనర్ కుమారులైన ఎం. నాగేందర్ రెడ్డి, ఎం. యోగి మునీశ్వర్ రెడ్డికి కలిపి మా కుటుంబ భాగపరిష్కార పత్రము ద్వారా తేదీ 12-10-2021 డాక్యుమెంట్ నెంబరు 6789/2021 సి -షెడ్యూల్ వచ్చియున్నది. సదరు భూమిని మా తల్లి ద్వారా అమ్ముటకు పై మనువును దాఖలు పరిచియున్నది. ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు నందు 26-03-20024 ఉదయం గం. 10:30 నిమిషములకు హాజరై మీ అభ్యంతరములను తెలుపుకోవచ్చును లేనియెడల పరోక్షముగా తీర్పు చెప్పబడును.

SCHEDULE

Chittoor District, Now Tirupati District, Sri Balaji Registration District Tirupati, Renigunta Sub District, Renigunta Mandal, No.10 Gajulamandyam Village Accounts, S.No.1046/1 with an extent Ac.0.18cents or 0.072hectares, S.No.1046/2 with an extent Ac.0.22cents or 0.089hectares out of Ac.0.82cents, S.No. 1047 with an extent Ac.0.98cents or 0.397 hectares and S.No.1049/1 with an extent Ac.0.46cents or 0.186hecatares with total extent of Acs. 1.84cents or 0.745hectares of land bounded on

East: Lands of Thukivakam Nagaraju Reddy and others
West: Land of M.Babu Nehru Reddy
North: Land of Sura Pramudha Devi
South: Kalva
Hearing Date : 26-03-2024

R.BALAKRISHNA REDDY
ADVOCATE, TIRUPATI
MOBILE NO. 7989152008

స్నాతకోత్సవానికి విద్యాశాఖ మంత్రికి ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి ఆచార్య జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి న్యూఢిల్లీలోని భారతదేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ఆయన నివాసంలో కలిసి వర్సిటీ స్నాతకోత్సవానికి హాజరు కావాలని కోరారు. విశ్వవిద్యాలయంలోని ఉత్కల పీఠం రజతోత్సవ కార్యక్రమానికి ఆన్లైన్ మాధ్యమంలో విచ్చేసిన సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపి, జ్ఞాపికలను, ఆవిష్కరించిన ఉత్కలపీఠం వైశిష్ట్య సంబంధించిన గ్రంథాలను అందిందించారు. విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను విశ్వవిద్యాలయం తరఫున అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉత్కలపీఠం డైరెక్టర్ డా. జ్ఞానరంజన పండా పాల్గొన్నారు.

తిరుమల నడకదారిలో టెన్షన్!

7వ మైలులో దుకాణం ఏర్పాటు, తొలగింపు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల కాలి నడక మార్గంలో అటవీశాఖ భూ పరిధి ఏడవ మైలు వద్ద ఇటీవల అటవీశాఖ జారీ చేసిన అనుమతులతో స్థానికంగా అలజడి సృష్టించారు. 30 మందికి అటవీశాఖ దుకాణాల నిర్వహణకు అనుమతులు జారీ చేసిన క్రమంలో క్షేత్ర స్థాయిలో ఎప్పటి నుండో దుకాణాలు నిర్వహిస్తున్న వారు తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, అసలు స్థానికేతరులకు ఎలా దుకాణాల నిర్వహణకు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. అటవీశాఖ మంత్రి పిఏ తుకారాం అనుచ రుడిని అంటూ స్థానికంగా ఉన్న దుకాణదారులకు చెప్పుకుంటూ ప్రసాద్ అనే వ్యక్తి శుక్రవారం ఉదయం

షెడ్డును తొలగించిన దృశ్యం

కొత్తగా రేకులతో షెడ్డు వేయడానికి ప్రయత్నించడంతో స్థానికంగా ఘర్షణ ఏర్పడింది. సమీపంలో స్థానిక దుకాణాలు నిర్వ హిం చు కునేవారు ఈ షెడ్డు నిర్మాణాన్ని అడ్డు కున్నారు. అధికారులు ఇప్పటికైనా ఆలోచించి స్థానికేతరులకు కేటాయించిన దుకాణా లను వెంటనే రద్దు చేయాలని 7వ మైలు వద్ద ఉన్న స్థానిక దుకాణ దారులు డిమాండ్ చేస్తున్నారు.

అభినయ రెడ్డి దూరదృష్టి కలవారు..

ఆత్మీయ సమావేశంలో టిటిడి ఉద్యోగుల జేఏసీ ప్రశంస

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చిన్న వయసులోనే కొత్త ఆలోచనలతో తిరుపతి రూప రేఖలు మారుస్తున్న భూమన అభినయ రెడ్డి దూరదృష్టి కలవారని టిటిడి ఉద్యోగుల జేఏసీ వ్యవస్థాపకులు ఆంజనేయులు అన్నారు. టిటిడి ఉద్యోగుల జేఏసీ సభ్యులతో భూమన అభినయ రెడ్డి ఆత్మీయ సమావేశం శుక్రవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భూమన అభినయ రెడ్డి మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఉన్నా ఆర్థిక వనరులు, స్మార్ట్ సిటీ వనరులు, ప్రత్యేక నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. తిరుపతి అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్నామని, ప్రతి డివిజన్‌లో అభివృద్ధి ముద్ర ఉండేలా ప్రతి కార్పొరేటర్ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారన్నారు. టిటిడి ఉద్యోగుల జేఏసీ వ్యవస్థాపకులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇన్నేళ్లుగా తిరుపతిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనాల రాకపోకలకు సరైన రోడ్డు మార్గాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా భూమన అభినయ రెడ్డి ఎంతో ముందు చూపుతో అందరినీ సమన్వయం చేసుకుంటూ 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొచ్చార న్నారు. ఈ రోడ్లకు తిరుపతి చరిత్రకు అద్దం పట్టేలా మాస్టర్ ప్లాన్ రోడ్లకు నామకరణాలు చేయడం మరో విశేషం అన్నారు. తిరుపతి ప్రజలతో పాటు టీటీడీ ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపేలా టిటిడి చైర్మన్ భుమన కరుణాకర్ రెడ్డి ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాల పెంపు లాంటి అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి సభ్యులు, టిటిడి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి టిడిపి

ఎంపీటీసీ ఆరూరు భార్గవి

ప్రజాశక్తి -చిట్టమూరు: టిడిపితోనే అభివృద్ధి సాధ్యం అని, సునీల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని గూడూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎంపీటీసీ ఆరూరు భార్గవి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆమె మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పక్షపాతి టిడిపి అని తమ పార్టీని ఆదరించాలని ఆమె కోరారు. మహిళలంటే సమాజ శక్తిలో మహిళలు సగం అన్నారు. మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ టిడిపి అని గుర్తు చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వావలంబనకు నిరంతరం పని చేసింది టీడీపీనే అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు అగ్రపీటం వేస్తోందన్నారు. నందమూరి తారకరామారావు తెలుగింటి ఆడపడు చులకు ఎనలేని గౌరవం ఇచ్చేవారని. అదే ఒరవడిని ప్రస్తుతం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆవిర్భావం నుంచే రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యం ఇచ్చారని, డ్వాక్వా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా తీర్చిదిద్దిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారన్నారన్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారన్నారు. అలాంటి స్త్రీమూర్తులందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజును జరుపు కోవాలన్నారు. మహిళా దినోత్సవం స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. అందరి మద్దతుతో త్వరలో ఏర్పడే టీడీపీ- జనసేన ప్రభుత్వంలో మీకు అభివృద్ధి, భద్రత కల్పించి మహిళల పక్షాన నిలబడుతుందన్నారు. టిడిపి మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధికి చంద్రబాబునాయుడుని, పాశం సునీల్ కుమారుని గెలిపించాలని కోరారు.

BEFORE THE CONSUMBER DISPUTES REDRESAL COMMISSION 1, CHITTOOR
C.C.No. 60 of 2023

Between:-
M.Sulochana
wife of M.Narasimhulu Naidu,
Krishna Traders ,D.No.10-1073,
High Road,Chittoor Dt. ....Complainant
And :-
P.Kumar Raja,
Proprietor Sri Sai Ganesh Associates,
Flat No. No.303, A Block,
Manohari Residency, Air Bypass Road,
Thirupathi,Thirupathi Dt.
...Opposite Party
To
P.Kumar Raja,
Proprietor Sri Sai Ganesh Associates,
Flat No. No.303,A Block,
Manohari Residency, Air Bypass Road,
Thirupathi,Thirupathi Dt.

NOTICE

Please take notice that the above complaint is posted for your appearance on **13-03-2024 at 10-30 A.M** before the Consumer disputes redresal commission 1 Chittoor,AP. If you fail to appear on that day the matter will be decided exparte.

Sd/- G.VENKATAPATHI NAIDU
Advocate,Chittoor

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE::GUDURU
I.P.NO.4/2024

Mogal Chan Basha ...Petitioner
Vs

1.V.Venkateswaralu
2. C.Kalpana
3. C.Kalpana
4. P.Srinivasulu
5. V. Venkatesh
6. P.Guna
7. Y.Sunandha
8. M.Chinnamma
9. A.Lakshmi
10. V.Sunil Kumar Reddy
11. V.Baskar Reddy,
12 S.Balachandra Sekhar
13. K.Sundharaju
14. M.Dileep Kumar
15. K.Nagamani
16. K.Karunakara Reddy
17. K.Murali Krishna
18. S.Mohan
19. U.Ankamma
20. J.Dasaiah
21. D.Gouse Basha
22. Kumar
23. S.Prasad
24. A.Siva Kumar
25. K.Sudhakar
26. M.Chenngaiah
27. K.Ramaiah
28. B.J.Venkatesh
29.N.Sunil Kumar
30. J.Jayanth
31. M.Uday Kumar
32. R.R.Medical
33. Sankaraiah
34. N.Prasad
35. M.Muniraja
36. P.Gajalakshmi
37. K.Sujatha
38. N.Malleswari
39. S.K.Fathima
40. S.K.Muntaj
41.D.Vahid Basha
42. M.Mastan
43. M.Mabasha
44.P.Gopi
45. B.Babu
46. M.Tukeswar Rao
47. Ch.Siva Kumar
48. K.Venkateswarlu
49. V.Nagarjuna
50. N.Anil Kumar
51. N.Kiran Kumar
52. S.K.Rafi
53. S.K.Amanulla
54. B.J.Anil Kumar
55. Vasantha
56. Sabari
57. M.Subramanyam
58. Ch.Mohana
59. D.Sekhar
60. P.Nagarjuna
61. M.Vamsi
62. M.Ashok
63. D.Suresh
64. P.Surendra
65. M.Manamma
66. P.Chandra Mouli
67. P.Jyothi
68. M.Balsubramanyam
69. S.Amaravathi
70. K.Sumathi
71. Y.Sunandha
72. K.Rajendrababu
73. K.Bharathamma
74. R.Venkatamma
75. M.Changamma
76. M.Subhashini
77. A.Sumathi
78. B.Sudhakar
79. P.Maramma
80. Ch.Adilakshmi
81. A.Supraja
82. K.Nagamma
83. V.Mahalakshmi
84. B.Hari
85. D.Vani
86. Ch.Manjula
87. Ch.Murali
88. K.Sumalatha
89. G.Latha
90. N.Mounika
91. V.Vani
92. N.Geetha
93. P.Lakshmi
94. Vastu Housing Finance.Co.Ltd.
...Respondents

జనరల్ నోటీసు

పై నంబరున పిటీషనర్లు అతని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఐ.పి.నెం. 4/2024 ను దాఖలా చేసియున్నందున సదరు ఐ.పి.పై ఎవరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల తేది:06.05.2024 దిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా కానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
యం. సుమంత్ రెడ్డి
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.